


19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 3 జనవరి 2026 పేజీలు 11


## రేవంత్ రెడ్డి పాలనను ప్రజాస్వామ్య విలువలకు

# విరుద్ధమైన పాలనగా కొనసాగుతుంది

- కాంగ్రెస్ పాలనపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఘాటు విమర్శలు
- స్టడీ టూర్ పేరుతో ప్రజాధనం వృథా



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా కూకట్ పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి కనిపించడం లేదని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మూడు కమిషనర్లను నియమించి నియోజకవర్గాన్ని ముక్కలు చేయడమే తప్ప ప్రజలకు ఉపయోగపడే ఒక్క పనికీ శ్రీకారం చుట్టలేదని విమర్శించారు. స్టడీ టూర్ పేరిట పది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వృథా చేస్తోందని ఆరోపించారు. నగరంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గానికి అవసరమైన నిధులు కేటాయించకుండా అభివృద్ధిని పూర్తిగా నిలిపివేశారని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో రెండు వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాంగ్రెస్ ప్రభుత్వం విక్రయించిందని ఆరోపించిన ఎమ్మెల్యే, కనీసం

మిగతా 2లో

# జీహెచ్ఎంసీ సమగ్రాభివృద్ధికి పునరుత్తేజంతో పనిచేయాలి

- అధికారులు, ఉద్యోగులతో మేయర్ , డిప్యూటీ మేయర్
- మేయర్ , డిప్యూటీ మేయర్ లకు పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు,ఉద్యోగులు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఆంగ్ల నూతన సంవత్సర ను పురస్కరించుకుని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి లకు కార్పొరేటర్ లు, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ లు , జోనల్ కమిషనర్ లు , విభాగాల అధిపతులు, ఉద్యోగులు , సిబ్బంది జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిగా అధికారులు,ఉద్యోగులకు మేయర్ , డిప్యూటీ మేయర్ లు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ , డిప్యూటీ మేయర్ లు మాట్లాడుతూ.... కొత్త సంవత్సరంలో స్థానిక ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో జీహెచ్ఎంసీ సమగ్రాభివృద్ధికి పునరుత్తేజంతో అధికారులు, ఉద్యోగులు పనిచేయాలనీ చెప్పారు.

## 'దోమలగూడ-అశోక్‌నగర్'

# లింక్ బ్రిడ్జి ప్రారంభం!





ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : దోమలగూడ-అశోక్‌నగర్ లింక్ బ్రిడ్జి ప్రారంభమైంది. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ముఠాగోపాల్,మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్,డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి, కార్పొరేటర్లు పావనివినయ్‌కుమార్, రచనశ్రీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ .బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫామ్ నంబర్ 1 వైపునున్న పార్కింగ్ నిలిపివేత

- ప్లాట్‌ఫామ్ నంబర్ 10 వైపు అందుబాటులో ఉన్న పార్కింగ్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని వినతి
- ప్లాట్‌ఫారమ్ నంబర్ 1 వైపు పికప్ - డ్రాప్ చేయడానికి తక్కువ సమయంలో మాత్రమే అనుమతించబడుతుంది.



హైదరాబాద్, మేజర్ న్యూస్:సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపరచడం, స్టేషన్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం , మొత్తం కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా సమగ్ర చొరవలో భాగంగా పునరాభివృద్ధి పనులు ప్రస్తుతం యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. స్టేషన్ ప్రాంగణంలో భద్రత పాటిస్తూనే, రైలు ప్రయాణికులకు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించేలా ఈ పనులు దశలవారీగా, పద్ధతి ప్రకారం చేపట్టబడుతున్నాయి.కొనసాగుతున్న పునరాభివృద్ధి కార్యకలాపాలు సజావుగా జరుగడానికి , ప్లాట్‌ఫారమ్ నంబర్ 1 వద్ద పార్కింగ్ సౌకర్యాన్ని తక్షణమే తాత్కాలికంగా నిలిపివేయడమైనది. తక్కువ సమయంలో మాత్రమే పికప్- డ్రాప్ (వాహన రాకపోకలను) అనుమతించబడుతుంది. అయితే, రైళ్లు ఎక్కడానికి, దిగడానికి, అలాగే పికప్, డ్రాప్ , పార్కింగ్ ప్రయోజనాల కోసం ప్లాట్‌ఫామ్ నంబర్ 10 వైపు తగినంత పార్కింగ్ సౌకర్యం కల్పించబడింది. ప్రయాణీకులకు సమర్థవంతంగా మార్గనిర్దేశం చేయడంలో భాగంగా ప్రయాణీకుల సౌకర్యం కొరకు స్టేషన్‌లోని ముఖ్యమైన ప్రదేశాలలో స్పష్టమైన దిశానిర్దేశక సంకేతాలు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ ద్వారా సందేశాలు, ప్రదర్శన బోర్డులు ఏర్పాటుచేయబడినాయి. ఈ చర్యలు ప్రయాణీకుల భద్రత, భవిష్యత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి అనే విస్తృత ప్రయోజనా ల దృష్ట్యా అమలు చేయబడుతున్నాయి. అసౌకర్యాన్ని తగ్గించడానికి సాధ్యమైన అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని హామీ ఇవ్వబడుతుంది. ఈ కాలంలో ప్రయాణికులందరి రైలు వినియోగదారుల సహకారం ఎంతో ప్రశంసనీయం.

# యస్.ఆర్.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలకు గుర్తింపు

## సావిత్రి బాయి పూలే అవార్డు కు చైర్మన్ డా. రామచంద్రరావు ఎంపిక

## జనవరి 3న రవీంద్ర భారతిలో పురస్కారం అందుకోనున్న డా. యస్. రామచంద్రరావు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సమాజ హితం కోరుతు నిరంతరం సామాజిక సేవలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న యస్.ఆర్.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలకు గుర్తింపు దక్కింది. యస్.ఆర్.ఆర్ సేవలను గుర్తించిన అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం - సావిత్రి భాయి పూలే ఎడ్యుకేషనల్ ట్రస్ట్ విశాఖ పట్నం వారు యస్.ఆర్.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ యస్.రామచంద్రరావును సావిత్రి భాయి పూలే అవార్డుకు ఎంపిక చేశారు. ఈ మేరకు జనవరి 3వ తేదీన రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో జరుగనున్న అమ్మ సావిత్రి భాయి పూలే 195 వ జయంతి సభ సందర్భంగా నిస్వార్ధ సామాజిక సేవకులకు అవార్డులు, పురస్కారాలు అందజేయనున్నారు. అందులో భాగంగా బడుగులు, పేదల అభ్యున్నతి కోసం ఉచిత వైద్య శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, దుస్తులు, దుప్పట్లు పంపిణీ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న యస్.ఆర్.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా.యస్. రామచంద్రరావుకు సావిత్రి భాయి పూలే అవార్డు, పురస్కారం అందజేయనున్నారు. తమ ట్రస్ట్ సేవలను గుర్తించి తమకు అవార్డు, పురస్కారం దక్కడం సంతోషకమని, భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో తమ సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామని ఈ సందర్భంగా డా. రామచంద్రరావు తెలిపారు.

# ఎఫ్.సి.ఐ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు కార్పోరేటర్ రాగుల శంఖుస్థాపన

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్.సి.ఐ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు వనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.సి.ఐ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆది నరసింహారావు, ఉపాధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ఈసి సభ్యులు జక్క అనురాధ, మహేందర్‌రెడ్డి, గజ్జెల ఝాన్సీ, శ్రీరామ్‌రెడ్డి, బాల్‌రెడ్డి, క్రిస్టియన్ కాలనీ అధ్యక్షులు హరీందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ కాలనీలో మౌళిక సదుపాయాల అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, సిసి రోడ్డు నిర్మాణంతో స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న కార్పోరేటర్ కు కాలనీ ప్రతినిదులు కృతజ్ఞతలు తెలిపారు.



# కృష్ణ గోపాల్ సేవా సమితి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజాసింగ్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకృష్ణ గోపాల్ సేవా సమితి వారి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే రాజాసింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలను సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ ఎమ్మెల్యేకు వివరించారు. సమాజ హితం కోరుతు పేదలు, అనాధల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఈ మేరకు కృష్ణ గోపాల్ సేవా సమితి సేవలు హర్షణీయమని ఎమ్మెల్యే అభినందించారు. ఉపాధ్యక్షుడు నరోత్తమ్‌కుమార్, కోశాధికారి కుష్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, ఈసి సభ్యులు సిద్దార్థ్ పాల్కం పాల్గొన్నారు.

# నిలోఫర్ ఆసుపత్రిలో పదోన్నతి పొందిన డా. వరలక్ష్మి-డా. శ్రీనివాస్‌లను సత్కరించిన సూపరింటెండెంట్ డా. విజయ్‌కుమార్







సిటీ బ్యూరో, మేజర్ న్యూస్ఃనిలోఫర్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డి.ఏ.ఓ. డా. వరలక్ష్మి, డిప్యూటీ డి.ఎం. అండ్ హెచ్.ఓ. గా డా.శ్రీనివాస్‌లు పదోన్నతి పొందిన నేపథ్యంలో శుక్రవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. విజయ్‌కుమార్ ,సి.ఎస్.ఆర్.ఎం.ఓ. డా. ఆనంద్, ప్రొ. డా. వినోద్‌కుమార్, డిప్యూటీ సి.ఎస్.ఆర్.ఎం.ఓ.లు డా. లలూ ప్రసాద్,డా. నాగజ్యోతి, డా. శంకర్,అసిస్టెంట్ డైరెక్టర్ సుధా చంద్రిక, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పవన్‌లుకల్సి ప్రత్యేకంగా వారిని శాలువాకప్పి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సత్కరించి,అభినందించారు. ఈ కార్యక్రమంలో సి.ఎ.ఎస్. ఆర్.ఎం.ఓ.లందరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏం.పి.హెచ్.ఈ.ఓ. శ్రీనివాస్ విజయవంతం చేశారు.

# టిఎన్‌జివోస్ కేంద్రసంఘం నేతలను కలిసిన జిల్లా సంఘం నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ జిల్లా నేతలు ప్రత్యేకంగా టి.ఎన్.జి.వోస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.హుస్సేనీ,అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్,కోశాధికారి ఎం.సత్య నారా యణగౌడ్‌లను మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు. కేంద్ర సంఘంనేతలనుకల్సి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపిన వారిలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్,కార్యదర్శి కె. శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులు శంకర్, ప్రచార కార్యదర్శి వైదిక్ ,కార్యవర్గ సభ్యులు ముఖీమ్ ఖురేషి,,ఏ.వి.శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మర్యాద పూర్వకంగాకల్సి పూల మొక్కను అందజేసి,రాష్ట్ర గవర్నర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# రేవంత్ రెడ్డి పాలనను ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన పాలనగా కొనసాగుతుంది

**మొదటి పేజి తరువాయి :**రెండు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు కూడా బడ్జెట్ కేటాయించలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో కూకట్‌పల్లిలో ఒక్క శంకుస్థాపన కూడా జరగలేదని తెలిపారు. ఎన్ని కుట్రలు, ఎన్ని ప్రలోభాలు పెట్టినా ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటారని స్పష్టం చేశారు. ఫతేనగర్ బ్రిడ్జి, బాలానగర్ అండర్‌పాస్‌లకు టెండర్లు పూర్తయినా పనులు ప్రారంభించకపోవడంపై రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.స్టడీ టూర్ పేరిట చేపడుతున్న విహారయాత్రను కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్పొరేటర్లు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు బ్యానర్లు వేస్తే చర్యలు ఉండవని, బీఆర్ఎస్ నాయకులు బ్యానర్లు వేస్తే మాత్రం చించివేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనను ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన పాలనగా విమర్శించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేస్తూ, కళ్యాణ లక్ష్మి, రెండు వేల రూపాయల పెన్షన్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వమే అమలు చేసిందన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెట్టడమే తమ పాలనగా మారిందని విమర్శించారు. నల్ల చెరువు, సున్నం చెరువు అభివృద్ధి పనుల్లో హైడ్రా నాలాలు, రిటైనింగ్ వాల్స్ సక్రమంగా నిర్మించకపోవడంతో స్వల్ప వర్షానికే మళ్లీ ఇళ్లలోకి నీరు ప్రవేశించే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో చెత్త రహిత ప్రణాళికలను కేటీఆర్ రూపొందించారని, ప్రతి కాలనీలో ఆటోల ద్వారా చెత్త సేకరణ వ్యవస్థను బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. స్వచ్ఛ హైదరాబాద్‌కు పునాది వేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని తెలిపారు. మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి పరిధిలోనే ఉండటంతో గత రెండేళ్లుగా ప్రతి అవకాశంలోనూ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి త్వరలో నియోజకవర్గంలో పాదయాత్ర చేపట్టి ప్రజల వద్దకే వెళ్లి గత పదేళ్ల అభివృద్ధిని వివరిస్తూ, పరిష్కారానికి నోచుకోని సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రజల్లోనే ఎండగడతామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు.

# మాతంగి మల్లేష్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




కూకట్ పల్లి మేజర్ న్యూస్: కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు నాల్గవ ఫేజ్ ఎల్ఐజీ వెంచర్2లో మాతంగి మల్లేష్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి కలగాలని ఆకాంక్షించారు. గత సంవత్సరం అనుభవాలను గుర్తు చేసుకుంటూ, రాబోయే సంవత్సరంలో ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కారమై, కొత్త ఆశయాలతో ముందుకు సాగాలని, మీరు తలపెట్టిన ప్రతి పనిలో విజయాన్ని సాధించాలని కోరుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన సంవత్సర కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు శాంత కుమార్, మాతంగి రాజేశ్వర రావు, మోహన్ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వి. రాజేష్ గౌడ్, అర్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మహిళ నేత ఈస్టర్ రాణికి ఘన సన్మానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన ఈస్టర్ రాణి నీ తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ శాలువా, పూలమాల జ్ఞాపిక తో ఘనంగా సన్మానించారు . శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీభవన్లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో డాక్టర్ రాజనారాయణ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకించి మహిళా కాంగ్రెస్ లో చురుకుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ ఐక్యతకు అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. దేశంలోని వివిధ రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ,పార్లమెంట్ ఎన్నికలలో పరిశీలకు రాలిగా వెళ్లి అభ్యర్థులు గెలవడానికి తన వంతు కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆమె జన్మదినం కూడా జరిపారు. మహిళ కాంగ్రెస్ నాయకులు, న్యాయవాదులు, విద్యావేత్తలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ డి .ఆడం రాజ్ ,కుమార్ రావు, డాక్టర్ రవిబాబు ,మహిళా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకుల లలిత, ఇందిరా రావు, జ్యోతి, ప్రియదర్శిని, రమ్యారావు, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి తరుణ్ తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ కోఆర్డినేటర్ బిచ్చుకారి సూర్య తదితరులు పాల్గొని ఎస్తేర్ రాణి కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇరు రాష్ట్రాల తెలుగు ప్రజలు సంతోషంగా ఉండాలి
## మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇరు రాష్ట్రాల తెలుగు ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. ఆంగ్ల నామ సంవత్సరాది 2026 నూతన సంవత్సరం ఆరంభమైన సందర్భంగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, ఆయనను కలిసి పూలబొకే అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిరువురు, తెలుగు రాష్ట్రాల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# సినీ సంగీత ‘ప్రవంతి’!





ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ప్రవంతి ఆర్ట్ క్రియేషన్స్ సంస్థ అధ్యక్షురాలు స్వరప్రవంతి ఎస్.చంద్రజ్యోతి(బీఎస్ఎన్ఎల్) ఆధ్వర్యంలో సినీసంగీత విభావరి ‘ఓ బంగారు గూటిలోన చిలుక..’ శీర్షికన త్యాగరాయగానసభలో జరిగింది.అమరగాయకులు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు103వ జయంతి సందర్భంగా ఈ వేడుక జరిగింది.డా.వంశీరామరాజు,దైవజ్ఞశర్మ, డా.మల్లెపూల వెంకటరమణ అతిథులుగా హాజరయ్యారు.జంటనగరాల ప్రముఖ గాయనీ గాయకులు ఆలపించిన పాటలు మధురంగా సాగాయి. ఎస్.ప్రవంతి(పుత్రిక), బేబి జయశ్రీలక్కీ(మనుమరాలు)సంస్మరణలో ఈ కార్యక్రమాన్ని చంద్రజ్యోతి నిర్వహించారు.బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగినిగా గాయనిగా, వ్యాఖ్యాత్రిగా చంద్రజ్యోతి మంచి పేరుతెచ్చుకున్నారని గాయనీ గాయ కులు ప్రశంసించారు. గాయనీ గాయకులను చంద్రజ్యోతి ఆత్మీయంగా సత్కరిం చింది.

# ‘సాహితీ సామ్రాజ్ఞి’ అత్తలూరి విజయలక్ష్మి! వంశీ ప్రచురణలు ఆవిష్కరణ

### రచయిత్రి డా.తెన్నేటి సుధాదేవికి ఘననివాళులు అర్పించిన సాహితీవేత్తలు..

ముషీరాబాద్,మేజర్న్యూస్ ః వంశీ ఆర్ట్ థియేటర్స్ సాహితీ,సాంస్కృతిక కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది.వంశీ ప్రచురణలు 5గ్రంథాలను ఆవిష్కరించారు. డా.బూరుగుపల్లి వ్యాసకృష్ణ–రాధ దంపతులు(వంశీ కథలు 2025 స్వీకర్తలు)లను ఆత్మీయంగా సత్కరించారు. , వంశీ–సాహితీకిరణం కథల పోటీ విజేతలకు బహుమతి ప్రదానం చేసారు. ప్రముఖ రచయిత్రి అత్తలూరి విజయలక్ష్మికి ‘సాహితీ సామ్రాజ్ఞి’ బిరుదు ప్రదానం చేసారు. రచయిత్రి డా.తెన్నేటి సుధాదేవికి ఘననివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, కళారత్న డా.వోలేటి పార్వతీశం, రేలంగి నరసింహారావు,వాణి ఉప్పుల, జ్యోతి వలభోజు, ‘వంశీ’ అధినేత వంశీరామరాజు, సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు,శైలజ సుంకరవల్లి పాల్గొన్నారు. వైఎస్రామకృష్ణ బృందంచే సినీసంగీత విభావరి నిర్వహించారు.సుధామయి వ్యాఖ్యానం అందించారు.





పర్వతిని ఆంజనేయవర్మ, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డితో కలిసి శుక్రవారం తెలంగాణ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.
**మేజర్ న్యూస్ దుండిగల్**

## రాష్ట్ర డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లునుకల్సి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లును ,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మర్యాద పూర్వకంగాకల్సి పూల మొక్కను అందజేసి,రాష్ట్ర గవర్నర్కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.


# సత్కారం



ముషీరాబాద్,మేజర్న్యూస్ ఃస్వరమాధురి సంస్థ ఆధ్వర్యంలో కల్చరల్ జర్నలిస్టులకు ఆత్మీయంగా సత్కారం జరిగింది. త్యాగరాయగానసభలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు సాయిపావని ఈ వేడుకను ,సినీసంగీత విభావరిని నిర్వహించారు. తెలంగాణ శాసన సభ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ముఖ్యఅతిథిగా హాజరై కళాపాత్రికేయం పురస్కారాలను జర్నలిస్టులకు ప్రదానం చేసారు.

# అయ్యప్ప స్వామి పడి పూజకు ఆహ్వానం

### ఎంపి ఈటెల రాజేందర్కు ఆహ్వాన పత్రిక అందజేసిన అయ్యప్ప స్వాములు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ శ్రీ పురం కాలనీలోని పోచమ్మ దేవాలయం దగ్గర ఈనెల 4వ తేదీన అయ్యప్ప స్వామి పడి పూజ, ఇరుముడి పూజా కార్యక్రమం జరుగుతుందని ఈ పూజా కార్యక్రమానికి రావాలని కోరుతు అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఎంపి ఈటెల రాజేందర్ను ఆహ్వానించారు. ఈ మేరకు యంపి ని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ శ్రీ రంజిత్ తాంత్రి గురుస్వామి, గోపాల క్రిష్ణ స్వామి, ముడుగుల రవి గంట స్వామి, నవీన్ గంట స్వామి, కౌలె అభిషేక్ యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

**NOTICE**
**IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD**
**O.S. No. 5097 OF 2025**
Between:
**Harshita Soni & Ors. ...Plaintiffs**
AND
**MRO & Anr. ...Defendants**
To,
**All Concerned**
Please take notice that the above-said **O.S. No. 5097 of 2025** has been filed before the Hon'ble V Junior Civil Judge, City Civil Court, At: Hyderabad for Declaration of Legal Heirs. The Hon'ble Court has posted the above-said matter on **09.01.2026** for your appearance in the matter. If no appearance is entered by you on **09.01.2026**, the matter will be proceeded with in your absence and will be decided on merits.
(By Order of Hon'ble Court)
**Sd/- Ashish Samat**
**Advocate**
H.No.1-8-54/1/1, 2nd floor, Above Pharma Plus, Sindhi Colony, P.G. Road, Secunderabad - 500003.
**Ph: +91 98850 85951**

**NOTICE**
**IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD**
**O.S. No. 5098 OF 2025**
Between:
**Amit Naresh Gianchandani & Ors. ...Plaintiffs**
AND
**MRO & Anr. ...Defendants**
To,
**All Concerned**
Please take notice that the above-said **O.S. No. 5098 of 2025** has been filed before the Hon'ble V Junior Civil Judge, City Civil Court, At: Hyderabad for Declaration of Legal Heirs. The Hon'ble Court has posted the above-said matter on **09.01.2026** for your appearance in the matter. If no appearance is entered by you on **09.01.2026**, the matter will be proceeded with in your absence and will be decided on merits.
(By Order of Hon'ble Court)
**Sd/- Ashish Samat**
**Advocate**
H.No.1-8-54/1/1, 2nd floor, Above Pharma Plus, Sindhi Colony, P.G. Road, Secunderabad - 500003.
**Ph: +91 98850 85951**

# కాకతీయ పాఠశాలలో మ్యాథ్స్ ఎక్స్ పో



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవిద్యార్థులకు విద్యతో పాటు వారి భవిష్యత్తు బాటకు అవసరమయ్యే విధంగా కొన్ని ప్రయోగాత్మక నమూనాలను తయారు చేయడానికి అనువైన పద్ధతులను నేర్పించడానికి ఎల్బీనగర్ సెంట్రల్ బ్యాంక్ కాలనీలోని కాకతీయ పాఠశాల ప్రాంగణంలో మ్యాథ్స్ ఎక్స్ పోను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు గణితం పట్ల ఉన్న ప్రతిభను కనబరిచారు. ఇందులో భాగంగా విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో వివిధ రకాలైన ప్రాజెక్టులను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ వెంకట్, రవి ప్రసాద్, జె. రాధ, పాఠశాల జోనల్ ప్రధానోపాధ్యాయులు రమేష్‌చంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.పరిమళ పాల్గొని విద్యార్థులు ప్రతిభను కనబరచడంలో తోడ్పాటునందించారు. ఇందులో విద్యార్థులు చేసిన ఎక్స్‌పాండెడ్ ఫామ్ వీల్, గోల్డెన్ రేషియో ఎల్.సి.యం ప్రాజెక్ట్, ఆకణీయ ఫజిల్స్ తదితర ఎగ్జిబిట్స్ వీక్షకులను ఆకట్టుకున్నాయి. మానవుని నిత్య జీవితంలో నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి నిద్రపోయే సమయం వరకు ప్రతి పనిలో గణితం ఉపయోపడే విధానం, ప్రతి సబ్జెక్టులో కూడా గణితం ఉపయోగిస్థారని




విద్యార్థులు తమ సాంస్కృతిక కార్యకలాపాల ద్వారా తెలియజేశారు. విద్యార్థులలో జ్ఞాపక శక్తిని పెంపొందించే విధంగా ఆటలను నిర్వహించారు. ఈ ఆటలలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లల్లో ఉన్న ప్రతిభను చూసి ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వలన విద్యార్థులు చదువులో మరింత ఉత్సాహాన్ని చూపిస్తారని ఆనందం వ్యక్తం చేశారు.

# శాస్త్రీయ, సంగీత నృత్యాలను పరిరక్షించుకోవాలి





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 2 : శాస్త్రీయ న ృత్యాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర సంస్కార భారతి ప్రధాన కార్యదర్శి శివాజీ వాడ్రేవు అన్నారు. సంచలన స్కూల్ ఆఫ్ డ్యాన్స్, సంస్కార భారతి సంయుక్త ఆధ్వర్యంలో గాయత్రి స్కూల్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ నిర్వహణలో హంపి థియేటర్స్ లో నిర్వహిస్తున్న ధనుర్మాస వేడుకలలో ఆయన పాల్గొని అతుల్య ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక డైరెక్టర్ లక్ష్మి దుర్గ, సంగీత విధా ప్రముఖ్, సరస్వతి సుస్వరాలయ మ్యూజిక్ అకాడమీ ఉదయ్ కుమార్ , సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ వ్యవస్థాపకురాలు పద్మా కళ్యాణ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు సాంస్క ృతి సాంప్రదాయాలను పిల్లలకు చిన్నతనం నుంచే తెలియజేయాలన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసై కుటుంబానికి దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగు సంస్క ృతిని కాపాడేందుకు సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ వ్యవస్థాపకురాలు పద్మా కళ్యాణ్ చేస్తున్న ప్రయత్నాన్ని అభినందించారు. అనంతరం అర్క – ఆర్క్ ఆఫ్ కూచిపూడి (డైరెక్టర్ ) తిరుపతి కీర్తి దిలీప్ శిష్య బ ృందంచే కూచిపూడి న ృత్య ప్రదర్శనలు సరస్వతి సుస్వరాలయ మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపక డైరెక్టర్, లలిత రామ లక్ష్మి శిష్య బ ృందంచే ప్రదర్శించిన సంగీత, న ృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కె.యం.ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో గల సీనియర్ సిటిజన్స్ వెలోఫేర్ అసోసియేషన్ వారు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ వెలోఫేర్ అసోసియేషన్ వారి నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందరరేగా ప్రతాప్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ది మల్లేశం, రత్నం మురళి గౌడ్, నార్ల కంటి నాగేష్, నరహరి గౌడ్, బండి బిక్షపతి గౌడ్, సత్యనారాయణ, పోచయ్య గోరిగే సత్తయ్య, చంద్రయ్య, గొరిగే క ృష?, గోపాల కిషన్ ఆర్యా, రామన్, మురళీధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# శబరిమల యాత్రకు బయలుదేరిన ఆర్.కే. రాజు గురుస్వామి బృందం



కూకట్ పల్లి మేజర్ న్యూస్: బాలనగర్ హెచ్ ఏ ఎల్ లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధల నడుమ శబరిమల అయ్యప్ప స్వామి యాత్ర ఘనంగా ప్రారంభమైంది. 46 రోజుల కఠిన దీక్షను నియమ నిష‘లతో పూర్తి చేసిన ఆర్.కే. రాజు గురుస్వామి బ ృందం పవిత్రమైన ఇరుముడి కట్టుకుని శబరిమల మహా యాత్రకు వెళ్లారు. ఈ సందరరేగా అయ్యప్ప స్వామి మాలధారణ కార్యక్రమం భక్తులతో కిటకిటలాడింది. మురళిధరన్ గురుస్వామి, రమణ గురుస్వామి, బాబు గురుస్వామి సహా పలువురు గురుస్వాములు యాత్రలో పాల్గొని స్వాములకు ఆశీర్వచనాలు అందించారు. మొత్తం 200 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా, 21 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడి ధరించి శబరిమల యాత్రకు వెళ్ళారు. “స్వామియే శరణం అయ్యప్ప” నినాదాలతో దేవాలయ ప్రాంగణం మార్మోగగా, భక్తులంతా శాంతి, ఐక్యత, ఆధ్యాత్మిక వాతావరణంలో యాత్రకు సాగనంపారు. ఈ కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్తేజాన్ని నింపిందని స్థానికులు తెలిపారు.

# తీరు మార్చుకోని రెయిన్‌బో హాస్పిటల్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ట్రాఫిక్ అధికారులు చెప్పిన, జరిమానా విధించిన, పెడచెవిన పెట్టి తమ అక్రమ పార్కింగ్ ను యదేచ్ఛగా కొనసాగిస్తున్న రెయిన్బో చిల్డ్రన్ హాస్పిటల్ పై జిహెచ్ఎంసి అధికారులు చర్యలు తీసుకోవాలి. గత వారం క్రితం పత్రికలో వచ్చిన సమాచారం మేరకు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బాలక ృష? స్వయంగా వచ్చి, ఫుట్పాత్ పై అక్రమ పార్కింగ్ చేపట్టవద్దని హాస్పటల్ యాజమాన్యానికి సూచించారు. ఆ సమయంలో ఫుట్ పాతుపై నిలిపిన వాహనాలకు జరిమానా సైతం విధించారు. అయినప్పటికీ పెడచెవిన పెట్టిన యాజమాన్యం మళ్లీ ఫుట్పాత్ ను ఆక్రమించి పాదాచారులను ఇబ్బందికి గురిచేస్తుంది. దీనిపై జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అక్రమ పార్కింగ్ ను అరికట్టాలని పలువురు పాదాచారులు విజ్ఞప్తి చేశారు.

## మారిషస్ మహిళకు పాంక్రియాస్‌లో అరుదైన కణితి

### షుగర్ లెవెల్స్ తగ్గి కళ్లు తిరిగి పడిపోతున్న వైనం

### కిమ్స్ కొండాపూర్ ఆస్పత్రిలో సంక్లిష్ట శస్త్రచికిత్సత, లాపోరోస్కోపిక్ ద్వారా కణితి తొలగింపు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మారిషస్ దేశానికి చెందిన 55 ఏళ్ల మహిళకు ఉన్నట్టుండి షుగర్ లెవల్స్ తగ్గిపోయేది. అప్పటికప్పుడు ఏమైనా తింటే సరే.. లేకపోతే కళ్లు తిరిగి పడిపోయేవారు. ఏంటా అని అక్కడి వైద్యులకు చూపిస్తే, ఆమెకు పాంక్రియాస్ (క్లోమం)లో అరుదైన కణితి (ఇన్సులినోమా) ఉందని తేలింది.సంక్లిష్టమైన శస్త్రచికిత్స కావడంతో అక్కడి వైద్యులు దానికి శస్త్రచికిత్స చేయడం మారిషస్‌లో సాధ్యం కాదని, హైదరాబాద్ పంపారు. ఇక్కడ కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రిలో ఆమెకు చికిత్స అందించిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ సీహెచ్ నవీన్ కుమార్ ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు.“ఆ మహిళ నేరుగా కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రికి వచ్చారు. సాధారణంగా పాంక్రియాస్‌లో కణితులను తొలగించడం చాలా సంక్లిష్టమైన ప్రక్రియ. ఎందుకంటే, పాంక్రియాస్‌కు కుట్లు వేయడం కష్టమవుతుంది. ఆమెకు ఇన్సులినోమా అనే రకం కణితి ఉన్నట్లు గుర్తించాం. మా బ ృందంతో పాటు అనస్థీషియా బ ృందం డా. వీరభద్ర రావు తో కలిసి అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను కేవలం లాప్రోస్కోపిక్ పద్ధతిలో చిన్న చిన్న రంధ్రాలు మాత్రమే చేసి ఆమె పాంక్రియాస్‌లో ఉన్న కణితిని తొలగించాం. అది బాగా చిన్న కణితి కావడంతో.. ఇంట్రాఆపరేటివ్ అల్ట్రాసౌండ్, ఇతర టెక్నాలజీలు వాడి దాన్ని తీసేశాం. శస్త్రచికిత్స అయిన తర్వాత ఎలాంటి ఇబ్బందులు లేకపోవడంతో.. ఆరు రోజుల తర్వాత ఆమెను డిశ్చార్జి చేశాం” అని డాక్టర్ నవీన్ కుమార్ తెలిపారు.

## బాగ్‌లింగంపల్లి కార్పొరేటర్ టిక్కెట్లు ఇవ్వాలి!

### కేటీఆర్‌ను కోరిన ‘శ్రీను’!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ప్రతి కార్యకర్త సేవలకు గుర్తింపు ఉంటుందని తగిన సమయంలో తప్పకా వారికి సరైన అవకాశాలు వస్తాయని హామీ ఇచ్చారు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు.బాగ్‌లింగంపల్లికి చెందిన కూరగాయల శ్రీను కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలిపారు.కేటీఆర్ ఈ సందర్భంగా కూరగాయల శ్రీనును ఆత్మీయంగా సత్కరించారు. అభినందనలు తెలిపారు. బాగ్‌లింగంపల్లి డివిజన్(164) కార్పొరేటర్ టిక్కెట్టు ఇవ్వాలని కోరారు.సానుకూలంగా స్పందించిన కేటీఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ముషీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు తిరుగులేని ఆదరణ ఉందని ఆయన పేర్కొన్నారు.

# నేడు ఆటో డ్రైవర్ల చలో అసెంబ్లీ



- అసెంబ్లీ ముట్టడి తరువాత ఆందోళనలను తీవ్రతరం చేస్తాం
- అసెంబ్లీ ముట్టడి కి ఆటో డ్రైవర్లు భారీఎత్తున తరలిరావాలి
- తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్స్ జెఏసి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :2014 సంవత్సరం నుండి పెండింగ్ లోఉన్న ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి, విఫలమైనందుకు నిరసిస్తూ వేలాదిమంది ఆటో రిక్షా డ్రైవర్లతో నేడు అసెంబ్లీ ముట్టడిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్స్ జెఏసి ప్రకటించింది. శుక్రవారం హిమాయత్ నగర్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్స్ జెఏసి కన్వీనర్ బి. వెంకటేశం, జెఏసి నేతలు వేముల మారయ్య (బి.ఆర్.టి.యు), ఎం.ఏ. సలీం (తెలంగాణక్ జాగృతి), ఈ. ప్రవీణ్ (టి.యు.సి.ఐ), ఏ. సత్తి రెడ్డి (టి.ఏ.డి.ఎస్), ఫి.యాదగిరి (టి.ఎన్.టి.యు.సి), శివానందం (టి.ఏ.ఎం.డి.యు) ఎండి. బాబా (సిఐటియు) లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి. వెంకటేశం మాట్లాడుతూ గత 13 సంవత్సరాల నుండి ఇప్పటివరకు ఆటో మీటర్ చార్జీలు పెంచలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. 100% పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలతో ఆటో కార్మికులు రోజు ఆకలి బాధలతో నానా అవస్థలు పడుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మానిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ. 12 వేల ఆర్థిక సహాయం, రవాణారంగా కార్మికులకు సంక్షేమ బోర్డు వంటి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే అసెంబ్లీ ముట్టడి తరువాత రాష్ట్ర వ్యాప్త ఆటో బంద్ తోపాటు రోజువారీ ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నేటి అసెంబ్లీ ముట్టడి కి భారీఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలనీ బి. వెంకటేశం పిలుపునిచ్చారు. వి. మారయ్య మాట్లాడుతూ ఆటో మీటర్ చార్జీలు కిలో మీటర్ కు రూ.20,మినిమం ఛార్జి రూ.50 కు వెంటనే పెంచాలని డిమాండ్ చేసారు. ఎం.ఏ. సలీం మాట్లాడుతూ ఓలా, ఉబెర్, రాపిడో యాప్ లను నిషేధించి రాష్ట్ర ప్రభుత్వమే యాప్ ను తీసుకరావాలని అన్నారు. ఈ. ప్రవీణ్ మాట్లాడుతూ ప్రమాద భీమా రూ. 10 లక్షలకు పెంచి, సహజ మరణాలకు కూడా వర్తింపజేయాలని కోరారు. ఏ. సత్తి రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో అక్రమంగా తిరుగుతున్నఓలా, ఉబెర్, రాపిడో ద్విచక్ర వాహనాలను మరియు ఇతర జిల్లాల ఆటో లను, ఓన్ ప్లేట్ క్యాబ్ లను నిషేదించాలని డిమాండ్ చేసారు. ఫి.యాదగిరి మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసారు. శివానందం మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఆటో స్క్రాప్ పాలసీ ను పాత పద్ధతిలోనే కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్. అశోక్, సిహెచ్. జంగయ్య, ఏం. కృష్ణ, ఏం. నరసింహ, శ్రీనివాస్, (ఏఐటీయూసీ), లింగం గౌడ్ (టి.యు.సి.ఐ), ఫయాజ్ (తెలంగాణక్ జాగృతి) లు పాల్గొన్నారు.

## హెచ్ఎంటి శాతవాహన కాలనీలో పెండింగ్ సెవెరేజ్ పనుల పరిశీలన

### తక్షణమే పనులు ప్రారంభించాలంటూ అధికారులకు కార్పొరేటర్ శ్రీనివాస్ రావు ఆదేశాలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి శాతవాహన కాలనీలో పెండింగ్‌లో ఉన్న సెవెరేజ్ పైప్‌లైన్ పనులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు జలమండలి మేనేజర్, సిబ్బంది, కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు.కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు జలమండలి అధికారులతో కలిసి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్, సెవెరేజ్ లైన్ సరైన విధంగా కలవడం లేదని గుర్తించారు. ఈ విషయమై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, జలమండలి అధికారులతో తక్షణమే చర్చలు జరిపి సమస్యకు పరిష్కారం చూపాలని, ఆలస్యం లేకుండా పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ, పలు కాలనీల్లో ప్రజల నుంచి వచ్చిన వినతులు, తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని డివిజన్‌లో అత్యవసరత ఉన్న ప్రాంతాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. నిత్యం సమస్యలతో బాధపడుతున్న ప్రాంతాల్లో ప్రత్యేక చొరవతో పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఏ చిన్న సమస్య అయినా నా దృష్టికి వస్తే తప్పకుండా పరిష్కరిస్తాను. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకే ప్రథమ ప్రాధాన్యత. కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి, సమస్య రహితమైన ఆదర్శ కాలనీలుగా తీర్చిదిద్దడమే నా ప్రధాన లక్ష్యం' అని కార్పొరేటర్ పేర్కొన్నారు.



ప్రజలకు స్వచ్ఛమైన, శుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన ప్రజా జీవనానికి అవసరమైన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు బాధ్యతగా పనిచేస్తానని తెలిపారు. హైదర్‌నగర్ డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్‌గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ విలియమ్ ప్రకాష్, సూపర్వైజర్ నరేంద్ర, సిబ్బంది, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కోట్లాది రూపాయల నిధులతో డివిజన్‌లో అభివృద్ధి పనులు : కార్పొరేటర్ భానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : సాగర్ ఎంక్లేవ్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. శుక్రవారం ఆమె కాలనీలో పర్యటించారు. ప్రధానంగా కాలనీలో సీసీ రోడ్డు, పార్కు ఫెన్సింగ్ వంటి సమస్యలు ఉన్నాయని కాలనీవాసులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ సి సి రోడ్డు నిర్మాణ తో పాటు పార్కు అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆందోజు సత్యం చారి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మూడవత్ రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్, జనార్ధన్, మనోహరాచారి, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ బలోపేతం చేసే దిశగా ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలి

**- ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ - జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ 5వ ఫేజ్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, జనసేన నాయకులు, జనసైనికులు వీర మహిళల సమక్షంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీని నియోజకవర్గ స్థాయిలోనే కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, కలిగినీడీ ప్రసాద్, పులగం సుబ్బు, బండ్రెడ్డి గోపి, గుణశేఖర్, కొల్లా రవీంద్ర, నవీన్, మారుతి, జైరాం, సిద్ధు తదితరులు పాల్గొన్నారు. అలాగే వీర మహిళలు వెంకట్ లక్ష్మి, అనిత గాలి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ మేయర్ మేకల కావ్య



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్ నగర్ కురుమ సాంఘీక సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను బాలాజీనగర్‌లోని బీరప్ప ఆలయంలో శుక్రవారం మాజీ మేయర్ మేకల కావ్య ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ...కురుమలు ఐక్యతతో హక్కులను సాధించుకోవాలని పేర్కోన్నారు. రాజ్యాధికారం దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని తెలిపారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ఆలేరు రమేష్, అధ్యక్షులు దయ్యాల ఐలయ్య, ఉపాధ్యక్షులు చెట్కూరి రమేష్, బీడ మల్లేష్, కోశాధికారి ఉమ్మల్ల సదానందం, కమిటి సభ్యులు పల్లా కుమార్, పెద్దోల్ల శ్రీనివాస్, లింగం, గెంటి కిరణ్, చెవెల్ల వెంకటేష్, ముత్త రాజయ్య, క్యామ పర్వతాలు, జలగం సత్తయ్య, చికొండ బాలస్వామి, ఆవుల మల్లేశం, మ్యాకల రాజుతదితరులు పాల్గోన్నారు.

## అశోక్‌నగర్ లింక్ బ్రిడ్జి పట్ల హర్షం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః హుస్సేన్‌సాగర్ సర్‌ప్లస్ నాలా (అశోక్‌నగర్)పై రూ.600లక్షలతో నిర్మించిన 'అశోక్ నగర్-దోమలగూడ' లింక్ నాలా ప్రారంభోత్సవం కావడం పట్ల గాంధీనగర్ బీజేపీ నేతలు హర్షం వ్యక్తం చేసారు. సుమారు 23సంవత్సరాల నుండి కొనసాగుతున్న ఈ కల నేడు నిజమైందని, దీంతో అశోక్‌నగర్ నుండి జీహెచ్ఎంసీ వరకు దోమలగూడ నుండి నేరుగా రోడ్డు సౌకర్యం అందుబాటులోకి వచ్చినట్లైంది. ఇది బస్తీవాసులకు సౌకర్యం. రద్దీ తగ్గే అవకాశం ఉంది.బ్రిడ్జిని సందర్శించిన వారు-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.గోపాల్, దోనేటి సత్యం, గోవర్ధన్,లక్ష్మినారాయణ బంటీ, చామర్తి వాణీశ్వరశాస్త్రి లు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కరించిన మేకల రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ పేట్ కాలనీ వాసుల అభ్యర్థన మేరకు శుక్రవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల రాముయాదవ్ ఆ కాలనీలో పర్యటించారు. స్థానికంగా నెలకున్న డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారుల తో మాట్లాడి డ్రైనేజీ సమస్యను పరిష్కరించడంతో హనుమా న్ పేట్ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ జనరల్ సెక్రటరీ భైరు అనిల్, నూర్, శ్రీని వాస్ గౌడ్, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్

## హాజరైన విద్యార్థులు ఎగ్జిబిట్‌లను పరిశీలించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంలో భాగంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమేట్ ఛేంజ్ ఆధ్వర్యంలో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండల్ లెవల్ వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ 2026 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, తెలంగాణ ఎన్జీసి కో ఆర్డినేటర్ రాధిక, హయత్‌నగర్ ఎం.ఈ.ఓ శ్రీనివాస్, అబ్దుల్లాపూర్‌మెట్ ఎంఈఓ జగదీష్, డి.ఎస్.ఓ శ్రీనివాస్‌రావు, సాహెబ్‌నగర్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఏ.వి దినేష్, హయత్‌నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిర హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ తెలంగాణ ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషనల్ ప్రోగ్రాం అనేది తెలంగాణ ప్రభుత్వం యొక్క పర్యావరణ, అటవీ శాఖ చేపట్టిన కార్యక్రమమని, దీని ప్రధాన లక్ష్యం పర్యావరణ అవగాహన కల్పించడం, సుస్థిర పద్ధతులను ప్రోత్సహించడం, రాష్ట్రంలో పర్యావరణ విద్యకు నమూనాగా నిలవడమన్నారు. పాఠశాలల్లో ఎకో క్లబ్‌ల ద్వారా నేషనల్ గ్రీన్ కార్ప్స్ వంటి కార్యక్రమాలతో మిషన్ లైఫ్ కింద విద్యార్థులను భాగస్వాములను చేయడం ద్వారా ఆచరణాత్మక జ్ఞానం, సమాజ భాగస్వామ్యం, స్థిరమైన జీవనశైలిని పెంపొందిస్తుందన్నారు. అనంతరం వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు తయారు చేసిన పరికరాలను సంబంధిత అధికారులతో కలిసి వీక్షించారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ పంచాయితీలే పునాది

## హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఏ.ఎస్. శ్రీనివాస్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ పంచాయితీ అనేది పునాది వంటిది అని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఏ.ఎస్. శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో ఇటీవల 12,702 మంది సర్పంచ్‌లు కొలువు తీరారని, 1,11,803 మంది వార్డు సభ్యులు కీలక బాధ్యతలు చేపట్టారని, గ్రామ పంచాయితీలు బలంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని అలాంటి గ్రామ పంచాతీలకు నాయకత్వం వహించే సర్పంచ్‌ల పాత్ర అత్యంత కీలకమన్నారు. అయితే గ్రామాభివృద్ధి అనేది మాటల్లో కాకుండా కార్యరూపంలోకి రావాలి అంటే సర్పంచ్‌లు అనేక సవాళ్లు ఎదుర్కొని అవగాహనతో నిబద్ధతతో పని చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, గ్రామ సర్పంచ్‌ల ముందు నిలిచే మొదటి పెద్ద సవాల్ అన్నారు. అభివృద్ధి పట్ల సరైన అవగాహన లేకపోవడం అని చాలా మంది సర్పంచ్‌లు ప్రజాభిమానంతో ఎన్నికైన పాలనా విధానాలు ప్రభుత్వ పథకాలు నిధుల వినియోగం చట్టపరమైన అంశాలపై పూర్తిస్థాయి అవగాహన లేకపోవడం ప్రస్ఫుటంగా కనిపిస్తుందని ఏ.ఎస్. శ్రీనివాస్ తెలిపారు. **అవగాహన రాహిత్యంతో**



**నిధుల దుర్వినియోగం...** గ్రామ పాలకుల అవగాహన రాహిత్యంతో నిధులు సద్వినియోగం చేయలేకపోతు న్నారని పథకాలు పూర్తిగా అమలు చేయలేకపోవడం జరుగుతుందని, అందుకోసం గ్రామాభివృద్ధి కోసం ముందు సర్పంచ్‌లు శిక్షణ పొందవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఏ.ఎస్. శ్రీనివాస్ పేర్కొన్నారు. నిధుల కొరత మరో ప్రధాన సమస్య అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామ పంచాయితీలకు నిధులు వస్తున్నా అవి చాలడం లేదన్నారు. రోడ్లు, త్రాగునీరు, పారిశుద్యం, వీధి దీపాలు పాఠశాలల ఆరోగ్య సదుపాయాలు వంటి అనేకఅవసరాలకు ఒకేసారి నిధులు అవసరం అవుతాయి కానీ, పరిమిత నిధులతో అన్ని పనులు చేయడం సర్పంచ్‌లకు పెద్ద సవాలుగా మారుతుందని, కొన్ని సార్లు నిధులు ఆలస్యంగా రావడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని, నిధులు వచ్చిన వాటి వినియోగంలో పెద్ద సమస్య సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం ప్రస్ఫుటంగా కనిపిస్తుందన్నారు. **యువతకు చేయూతనివ్వాలి...** యువతను గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం ద్వారా కొత్త ఆలోచనలు, కొత్త మార్గాలు ముందుకు వస్తాయని మొత్తంగా చూస్తే తెలంగాణ గ్రామ సర్పంచ్ ముందు ఉన్న సవాళ్లు అనేకమైన అవి అధిగమించలేనివి కావు అని, సరైన అవగాహన నిజాయితీ ప్రజల భాగస్వామ్యం అధికారులతో సమన్వయం స్థానిక నిధుల సృష్టి ఉండే అంశాలపై దృష్టి సారిస్తే గ్రామాభివృద్ధి సాధ్యమే అని ఏ.ఎస్. శ్రీనివాస్ సూచించారు. గ్రామం అభివృద్ధి చెందితేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని, ఆ అభివృద్ధికి పునాది వేయవలసిన బాధ్యత గ్రామ సర్పంచ్‌లదే అని ఆయన పేర్కొన్నారు.

# రసరమ్యం శీతల్ కూచిపూడి అరంగేట్రం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 2 : అరుదైన అంశాలను అరంగేట్రం లోనే ప్రదర్శించి అబ్బురపరచింది శీతల్ రాపోల్. డెలాయిట్ లో టాక్స్ కన్సల్టెంట్ గా పని చేస్తూ తనకిష్టమైన సాంప్రదాయ శాస్త్రీయ కూచిపూడి నాట్యం నేర్చుకుంటూ ఇప్పటికే పలు గ్రూప్ ప్రదర్శనలతో ఆకట్టుకుంది . శుక్రవారం రవీంద్రభారతిలో శీతల్ తన అరంగేట్ర ప్రదర్శన లాస్యంగా కూచిపూడి స్కూల్ ఆధ్వర్యంలో ప్రముఖ నాట్య గురు రోహిణి కందాల నేత ృత్వంలో కూచిపూడి రంగప్రవేశం కనుల పండువగా జరిగింది. రేవతి రాగంలో భో శంభో కీర్తనకు శీతల్ సమర్ధంగా లయాత్మకంగా ప్రదర్శించి తన ప్రతిభను చాటుకున్నారు. గమ్ గణపతే స్తోత్రంతో తన అరంగేట్రం ఆరంభించి, శబ్దం అంశంలో ప్రహ్లాద పట్టాభిషేకం నయన మనోహరంగా ప్రదర్శించి కరతాళధ్వనులు అందుకున్నారు. రాగమాలికలో "సిగ్గాయేనమ్మ" అంటూ సత్యభామగా భామా కలాపం ప్రవేశ దరువు అంశాన్ని శీతల్ చక్కగా ప్రదర్శించింది. ధన్యశ్రీ రాగంలో నారాయణ తీర్థుల వారి "నంద నంద గోపాల", పరాస్ రాగంలో స్మర సుందరాంగుని కీర్తనలకు హావ భావ గ్రీవాభినయ విన్యాసాలతో అలరించారు. ముఖ్య అతిధిగా తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వెలుదండ నిత్యానందరావు, ఆచార్య డాక్టర్ భాగవతుల సేతురామ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందరేగా నిత్యానందరావు మాట్లాడుతూ.. శీతల్ ప్రదర్శన అరంగేట్రంలా లేదని, ఎంతో పరిపక్వత నైపుణ్యంతో అదుతేంగా అన్ని అంశాలు ప్రదర్శించారంటూ ప్రసంశించారు. ముఖ్యంగా సంగీతం, ఆహార్యం చక్కగా కుదిరాయని అభినందించారు. భాగవతుల సేతురామ్ మాట్లాడుతూ.. అదుతే ప్రతిభ ప్రదర్శించిన శీతల్ గురువు రోహిణి కందాల తన శిష్యురాలు అని చెప్పుకోవడం గర్వ కారణంగా ఉందని అభినందించారు. ఉస్మానియా యూనివర్సిటీ సంస్క ృత అకాడమీ డైరెక్టర్ ప్రొఫెసర్ మధుసూదన్ పెన్నా, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె. వరలక్ష్మి, ప్రముఖ నాట్య గురువులు డాక్టర్ అనుపమ కైలాష్, డాక్టర్ ఎస్. పి. భారతి తదితరులు పాల్గొని శీతల్ పోలార్ ను అభినందించారు. నాట్య గురు రోహిణి కందాల నట్టువాంగం చేయగా, మంథా శ్రీనివాస్ మధురంగా గాత్ర సహకారం అందించారు. మ ృదంగంతో ఎస్. నాగేశ్వరరావు, వయోలిన్ తో కె. అనిల్ కుమార్, వేణువుతో కె. ఉమా వెంకటేశ్వర్లు, డాక్టర్ ఆర్ శ్రీకాంత్ స్పెషల్ ఎఫెక్ట్స్ తో వాద్య సహకారం అందించి రక్తి కట్టించారు. సురేష్ రావుల ఆహార్యం, బసవరాజు రంగోద్దీపనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# ఆశలకు రెక్కలు!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కాలం కొత్త సంవత్సరాన్ని కన్నదని కోటి ఆశలను రేపుతున్నదని తెలుగు రాజ్యం వ్యవస్థాపకులు గోపరాజు రవి పేర్కొన్నారు.సామాజిక ఆర్థిక సాంస్కృతిక రంగాల్లో రెండు తెలుగు రాష్ట్రాలు అభివ ృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.సామరస్యం ప్రగతి ఎజెండాగా తెలుగు భాషా సాహిత్యాలు కళలు సంప్రదాయాలు వర్ధిల్లాలని గోపరాజు కోరారు: ముషీరాబాద్ మేజర్ న్యూస్

## రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మనుకల్సి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః' నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మర్యాద పూర్వకంగాకల్సి పూల మొక్కను అందజేసి,రాష్ట్ర గవర్నర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావునుకల్సి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారా వును ,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మర్యాద పూర్వకంగాకల్సి పూల మొక్కను అందజేసి,రాష్ట్ర గవర్నర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## టెట్ పరీక్షపై సమన్వయ సమావేశంలో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రేపటినుంచి జరుగనున్న తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టిజిటెట్) పరీక్ష నిర్వహణపై శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి సమన్వయ సమావేశం నిర్వహించి,టెట్ పరీక్ష ఏర్పాట్లపై అధికారులకు నిర్వహణపై తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెట్ పరీక్షకు అభ్యర్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకోవాలని,ఈ పరీక్షకు జిల్లాలో నాలుగు పరీక్ష కేంద్రాలను కేటాయించడం జరిగిందని,మొత్తం 9539 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని ఆయన చెప్పారు. ఈ పరీక్ష ఉదయం 7.30 గంటలనుండి,మధ్యాహ్నం పరీక్ష 12.30 గంటలనుండి కేంద్రంలోకి అనుమతించబడతారని ఆయన చెప్పారు. పరీక్ష సమయానికి 10 నిమిషాలముందే కేంద్రం గేట్లు మూసివేయబడతాయని,పరీక్ష రాయడంలో ఏవైనా అక్రమాలకు పాల్పడితే అభ్యర్థిని డిబార్ చేయడం జరుగుతుందని, కాల్‌క్యూలేటర్,మొబైల్ ఫోన్,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతిలేదన్నారు. పరీక్షలకు ఏలాంటి ఆటంకం కలుగకుండా సజావుగా నిర్వహించాలంటూ డిప్యూటీ డి.ఈ.ఓ.లు,డిప్యూటీ ఐ.ఈ.ఓస్‌లకు, లైన్ డిపార్టుమెంట్లకు పలు సూచనలు అందించారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష అయినందున నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులను, రవాణా,పోలీస్,వైద్యాధికార శాఖల అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జ్ డి.ఈ.ఓ. టి. ఉషారాణి, ఏ.సి.పి. యాకుబ్‌రెడ్డి, డిప్యూటీ డి.ఈ.ఓ.లు,డిప్యూటీ ఐ.ఓ.ఎస్.లు లైన్ డిపార్టుమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సరికొత్త ఆలోచనలతో నూతన సంవత్సరంలో ప్రజలంతా నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలి : ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందాలు వెల్లివిరియాలి.. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి అని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు.
2026 నూతన సంవత్సరం పురస్కరించుకొని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ని కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఖైత్లాపూర్‌లో ఉన్న వారి నివాసంలో డివిజన్‌లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పార్టీని మరింత పటిష్టం చేయడంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రజలంతా నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలుఆశయాలు నెరవేరే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ లక్ష్యంగా కష్టపడుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సరికొత్త ఆలోచనలతో జోష్‌తో ముందుకు సాగాలని ఆశీర్వదిస్తున్నానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎల్లవేళలా అండగా నిలవాలని, పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.
ఈ కార్యక్రమంలో బీ-బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశాల్ సుధాం, సుంకన్న, విఠల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు ప్రకాష్ ముదిరాజ్, అరుణ్ గౌడ్, జమీల్, కనకయ్య, రాము, మహేష్ గౌడ్, శేఖర్ గజానంద్, శివ జిల్లా, బాల, నరసింహా యాదవ్, సప్పిడి భాస్కర్, నాగేందర్, అంజి రెడ్డి, జిబిన్, బాలయ్య, శ్రీనివాస రెడ్డి, ఆది రెడ్డి, చోట మొయిజ్ తదితరులతో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏ ఆర్ క్యూ స్కూల్‌కు ఏడు ప్రపంచ రికార్డులలో చోటు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఏ ఆర్ క్యూ వ్యాలీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ అమోఘమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కొనియాడారు.
ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన అద్భుతాలు అందర్నీ ఆశ్చర్యపరిచాయి.
వారి ప్రతిభను ఏడు ప్రపంచ రికార్డులలో నమోదు చేసినట్లుగా జాతీయ కో ఆర్డినేటర్ లయన్ కె వి రమణారావు అతిథుల సమక్షంలో ప్రకటించారు. ప్రపంచ రికార్డుల పేర్లు వరుసగా యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, భారత్ వరల్డ్ రికార్డ్స్, జీనియస్ గ్లోబల్ రికార్డ్స్, టాలెంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ఇండియా ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్స్,జీనియస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్స్, అమేజింగ్ కిడ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ
తమ అద్భుత నైపుణ్యంతో 7 ప్రపంచ రికార్డులు సాధించిన
ఏ ఆర్ క్యూ వ్యాలీ స్కూల్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.
సుమారు 45 మంది విద్యార్థులు బ్లైండ్ ఫోల్డ్ ద్వారా ప్రదర్శించిన సిక్స్త్ సెన్స్ అద్భుతాలు అందరిని అబ్బుర పరిచాయని ప్రశంసించారు.
నాకు తెలిసి ఆంధ్ర ప్రదేశ్ లోనే ఈ స్కూలు విద్యార్థులు మాత్రమే ఈ ఘనత సాధించారని అన్నారు. విద్యార్థులను ఇంత అద్భుతంగా తీర్చిదిద్దిన స్కూలు చైర్పర్సన్ డాక్టర్ మజ్జి సాయి లక్ష్మికి అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.
బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ,వి విద్యాసాగర్ నాయుడు సూపరిండెంట్




అఫ్ పోలీస్ ,ప్రముఖ నటుడు ప్రసన్నకుమార్ తదితరులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు.
లేదంటే ఈ పిల్లలు చేసే అద్భుతాలను చూసే అవకాశం ఉండేది కాదని తెలిపారు. ఏ ఆర్ క్యూ వ్యాలీ స్కూల్ చైర్పర్సన్ డాక్టర్ మజ్జి సాయి లక్ష్మీ మాట్లాడుతూ సాధన ద్వారా ఏదైనా సాధించవచ్చని తమ విద్యార్థులు నిరూపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ రికార్డ్స్ ఆర్గనైజేషన్స్ జాతీయ కోఆర్డినేటర్ లయన్ కె.వి. రమణారావు, ప్రముఖ నిర్మాత బుగత నర్సింగరావు,ప్రముఖ సినీ నటులు ప్రసన్నకుమార్,నటుడు ఆలీ, వ్యాఖ్యాత సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ భారం కాదు.. అడిషనల్ డిసిపి వీరన్న,






కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు. కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ భారం కాదని, అది ప్రాణాలకు భద్రత అనే కూకట్ పల్లి ట్రాఫిక్ అడిషనల్ డిసిపి వీరన్న అన్నారు.
జాతీయ రహదారి భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కూకట్ పల్లి ట్రాఫిక్ సీఐ తిమ్మప్ప, శ్రీహర్ష ఫౌండేషన్ హిమబిందు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డిసిపి వీరన్న, ట్రాఫిక్ ఏసిపి వెంకటయ్య పాల్గొన్నారు. దీనిలో భాగంగా ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్స్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. రహదారిపై హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వారిని అభినందించడంతోపాటు పువ్వులను అందజేశారు. నిబంధనలను అతిక్రమించి హెల్మెట్ వాడకుండా వెళ్తున్న వారిని గుర్తించి హెల్మెట్లను అందజేయడంతో పాటు వాటి ఉపయోగాలను వారికి తెలిపారు. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులతోపాటు, సాయి హర్ష ఫౌండేషన్, సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అడిషనల్ డిసిపి వీరన్న తెలిపారు. ప్రజలందరూ పోలీసులకు సహకరిస్తూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా సంతోషంగా ఇంటికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జంగయ్య, ఎస్ సి ఎస్ సి సభ్యులు మహేష్ , వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లోనే విద్యాహక్కు చట్టాన్ని అమలుపరచాలి

### బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అసెంబ్లీ సమావేశాల్లో విద్యాహక్కు చట్టాన్ని అమలు చేసేలా ప్రభుత్వం తక్షణమే బిల్లు ప్రవేశపెట్టాలని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మన్ విజ్ఞప్తి చేశారు. హైదర్ గూడ, ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ... పేద వర్గాల పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించే చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటివరకు అమలు కాకుండా ఉన్న అన్ని నిబంధనలను వెంటనే సవరించి అమల్లోకి తేవాలని డిమాండ్ చేశారు.
ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలపై భారం మోపుతున్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో అధిక ఫీజుల నియంత్రణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 20 శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న పేద వర్గాల విద్యార్థులకు యూపీఎస్సీ, గ్రూప్స్, బ్యాంకింగ్, నీట్, ఇతర పోటీ పరీక్షల కోసం ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో బహుజన ప్రజాశక్తి రాష్ట్ర నాయకులు విష్ణు, మీసాల అనిల్ , పైసా నర్సింగ్ రావు , మహమ్మద్ మాక్బుల్ , మహేష్ , రాజు , శివ , ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి నగర్‌లో మహిళా భవనం ప్రారంభం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బ్లాక్. సి, రోడ్ నెం 3 లో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా భవనాన్ని వివిధ పొదుపు సంఘాల సభ్యులు , స్థానిక మహిళా నేతలు కలిసి ప్రారంభించుకున్నారు. ఈ సందర్భంగా హాజరైన మహిళలు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పొదుపు సంఘాల కార్యక్రమాలు చేపట్టేందుకు వీలుగా ప్రభుత్వం మహిళా సంఘాల భవనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు తెలియజేస్తూ ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యే అరెకెపుడి గాంధీకి, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ లతో పాటుగా సంబంధిత అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు.

## నందికంటి శ్రీధర్‌కు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కొత్త ఏడాది 2026 పురస్కరించుకుని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసగోని శ్రీనివాస్ గౌడ్, కేశెట్టి రాములు, వంశీ ముదిరాజ్, నాగరాజు తదితరులు రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, బీఆర్ ఎస్ నేతనందికంటి శ్రీధర్ ను మర్యాద పూర్వకంగా కలిసి, పూలబొకే, శాలువాతో సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని బీఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు కిరణ్ కుమార్, అనితలు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయగా, ఆయన ఆశీస్సులు స్వీకరించారు. నూతన సంవత్సరంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజాసేవలో నాయకులు మరింత చురుకుగా పాల్గొనాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు ..

### సెక్రటేరియట్ లో సీఎంను కలిసిన జ్యోతి రెడ్డి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ సీనియర్ మహిళా నాయకురాలు జ్యోతి రెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సెక్రటేరియట్ లో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆయనకు పూల బొకే అందజేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ... నూతన ఏడాదిలో రాష్ట్రం మరింత ఆర్థికంగా అభివృద్ధి చెంది, అన్ని రంగా ల్లో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గత ఏడాది మాదిరి ,ఈ ఏడాదిలో కూడా ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ తన విజయ పరంపరను కొనసాగించాలని తెలిపారు.

# చేనేతకారులకు మరింత చేయూతనివ్వాలి : అలేఖ్య రెడ్డి

## కళింగలో జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం






తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లోని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన 2026, సోషలైట్ అలేఖ్య రెడ్డి శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలులో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులను ఆమె తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు. చేనేత ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలేదని, నేటి తరం యువత కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని అలేఖ్య రెడ్డి అన్నారు. భారతీయ సంస్కృతిలో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్రోత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని ఆమె అన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శనలో దేశంలోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు, చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 74 వేల రకాల వస్త్రోత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

# యాదవుల ఐక్యతే యాదవ జెఎసి ప్రథమ లక్ష్యం

- యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి
- యాదవ జెఎసి చైర్మన్ డాక్టర్ అజయ్‌కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃయాదవుల ఐక్యత, రాజ్యాధికారమే లక్ష్యంగా యాదవ జెఎసి పని చేస్తుందని యాదవ జెఎసి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. యాదవ జెఎసి ప్రతినిధులతో కలిసి ఆయన శుక్రవారం అంబర్‌పేట్ శ్రీనివాస్‌యాదవ్, దూదిమెట్ల బాల్‌రాజ్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాదవ జెఎసి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్‌యాదవ్ మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నారు. పోరాటాల ద్వారానే యాదవుల హక్కులు సాధ్యమవుతాయన్నారు. యాదవులు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ. వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ జెఎసి వైస్ చైర్మన్ చిలుకల శ్రీనివాస్‌యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజియాదవ్, జెఎసి ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన.... హాఫీజ్ పెట్ డివిజన్ ఇంద్రారెడ్డి కాలనీ అసోసియేషన్ సభ్యులు




హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : ఆంగ్ల నూతన సంవత్సరం 2026 సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజలందరూ గత సంవత్సరాన్ని స్మరించుకుంటూ నూతన సంవత్సరంలోకి అడిగిడుతూ ఈ నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలు విజయాలు చేకూరి, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిని, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ని కలిసిన ఆదం సంతోష్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని అలాగే తెలంగాణ రాష్ట కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టంగా నిర్మించేందుకు క్షేత్రస్థాయిలో పార్టీని బలపరిచే దిశగా నిరంతరం పనిచేస్తానని తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజల సమస్యల పరిష్కారం పై ముఖ్య నేతలతో సానుకూలంగా చర్చ జరగడం ఈ సమావేశం ప్రత్యేకతగా నిలిచింది అని తెలిపారు.



## జలమండలిలో 14 మంది ఉద్యోగులు పదవీ విరమణ



హైదరాబాద్ మెజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జలమండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 14 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వీరందరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం సురేష్, జీఎం సరస్వతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నర్సారెడ్డి భూపతి రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ



దుండిగల్ మేజర్ న్యూస్ : మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డిని నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. శుక్రవారం నియోజకవర్గంలోని వివిధ డివిజన్లో అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు వారి అభిమానులు నర్సారెడ్డి భూపతి రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం మరెన్నో ప్రజలకు ఉపయోగదాయకమైన సంక్షేమ కార్యక్రమాలు, విద్యారంగంలో సాంకేతికత, ఉద్యోగాలలో మరిన్ని అవకాశాలు, పట్టణాభివృద్ధిని వేగవంతం చేయటం జరుగుతుందన్నారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగాన్ని అందిపుచ్చుకోవడంలో ముందుకు సాగుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపబోతుందని తెలిపారు. దీనికి అందరి సహాయ సహకారాలు ఉండాలని మనసూర్తిగా కోరుకుంటూ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కుత్బుల్లాపూర్ యువ నాయకులు నర్సారెడ్డి తేజ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, సీనియర్ నాయకులు శ్యామ్ గౌడ్, శివ గౌడ్, జక్కుల మల్లేష్, కాల్వ గణేష్, బొట్ల విజయ్ కుమార్, సమీర్ ఖాన్, భరత్ గౌడ్, విజయ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, జలీల్ ఖాన్, రాధాకృష?, మేడ్చల్ జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, సాయి, అరుణ్ రెడ్డి, పూర?చందర్ రావు, ఉపేందర్ రెడ్డి, అంజి ముదిరాజ్, గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, కావాలి నవీన్, రాజశేఖర్ రెడ్డి, శ్రీను గౌడ్, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# ముదిరాజ్‌లను బీసీ-ఏ లోకి మార్చాలి

- హెచ్ఏఎల్ ముదిరాజ్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ
- బీసీ-ఏ లోకి మార్చాలని రవి ముదిరాజ్ డిమాండ్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ?హెచ్ఏఎల్ ముదిరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం హెచ్ఏఎల్ హైదరాబాద్‌లోని సంఘం కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు రవి ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం జరిగిన సమావేశంలో అధ్యక్షుడు రవి ముదిరాజ్ ముఖ్య డిమాండ్‌ను వినిపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా, ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ – డీ నుంచి బీసీ – ఏ కేటగిరీలోకి మార్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందరరేగా రవి ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సామాజిక వర్గం అభివ ృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అనేక బ ృహత్తర సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రబలుతున్న నిరుద్యోగ సమస్య, పేదరికం, నిరక్షరాస్యతను రూపుమాపడానికి హెచ్ఏఎల్ ముదిరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు ప్రతి ఒక్కరూ క ృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన సభ్యులకు దిశానిర్దేశం చేశారు. సామాజిక మార్పు కోసం సంఘం సభ్యులు నిబద్ధతతో పని చేయాలని కోరారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ, సమావేశ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి సురేష్, కోశాధికారి తలారి సత్యనారాయణ, ఉమా మహేష్, సభ్యులు రోహిణి, చంద్రశేఖర్, బాల్‌రాజ్, సుదర్శన్, అమ ృత, శ్రీకాంత్, ప్రశాంత్, వెంకటేష్, శ్రీనివాస్, శ్రీధర్, హిమబిందు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి వెల్‌నెస్ సెంటర్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ఏరియా ఆసుపత్రి లో న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఉన్నతాధికారులు, వైద్యులు, సిబ్బంది ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ మహేశ్వరం అడిషనల్ డియంఈ మెడికల్ సూపరింటెండెంట్ డా. నాగేందర్, వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. క్రిష్ణ, హెచ్ఓడి డా. ఉమాశంకర్, వెల్‌నెస్ సెంటర్ ఇన్‌చార్జ్ డా. శాంతికుమార్, ఆర్ఎమ్ఓ జయమాల, డా. దామోదర్, డా. రాజ్‌కుమార్, డా. అనిత, డా. అనిల్‌కుమార్, సిబ్బంది సందీప్, శ్రీనివాస్, జగదీష్, నాగరాజు, వాసవి, ప్రసన్న, సానిటేషన్ సిబ్బంది, అవుట్ సోర్సింగ్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## సైబరాబాద్ పోలీస్ పత్రికా ప్రకటన..మాంజా పంజా.. తస్మాత్ జాగ్రత్







గచ్చిబౌలి,మేజర్ న్యూస్ :
నైలాన్ "చైనీస్" మాంజా, గాజు లేదా లోహంతో కోటింగ్ చేసిన పదునైన దారాల వినియోగం వల్ల రాష్ట్రంలో ఇటీవల వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆకాశంలో ఎగిరే గాలిపటం ఆనంద హేతువైతే, అదే రోడ్డుపై పడే మాంజా దారం మ ృత్యువు కారణం అవుతుంది. ఇది శోఛనీయం. మనుషులు, జంతువులు, పక్షుల ప్రాణాలకు ముప్పు పరిణమిస్తోంది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ %--% చందానగర్ ప్రధాన రహదారి, మాదాపూర్, హైటెక్ సిటీ, కూకట్‌పల్లి, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ఇటీవల కాలంలో ద్విచక్ర వాహనదారుల మెడలకు చైనీస్ మాంజా చిక్కి తీవ్ర గాయాలపాలైన ఘటనలు కలకలం రేపాయి. బాలానగర్ రహదారిపై ట్రాఫిక్ మధ్యలో ద్విచక్ర వాహనదారుడు మెడకు దారం తగలడం వలన మెడకు తీవ్ర గాయమయ్యింది. అపార్ట్మెంట్లు, మేడలపై నుంచి గాలిపటాలు ఎగురవేయడం కారణంగా మాంజా చెట్ల కొమ్మలకు, విద్యుత్ తీగలకు చిక్కి రోడ్డుపై వేలాడటం కారణంగా ప్రమాదాలకు దారితీస్తుంది. చైనీస్ మాంజా నైలాన్, సింథటిక్ ఫైబర్‌తో తయారవడంతో పాటు గాజుపొడి, లోహ చూర?ం పూత ఉండటంతో అత్యంత పదునుగా, ప్రమాదకరంగా మారుతోంది. ఈ మాంజా ఒక్కసారిగా వేగంగా మెడకు చుట్టుకుంటే తీవ్ర రక్తస్రావం జరిగి ప్రాణాపాయం ఏర్పడే ప్రమాదం ఉంది.

**మూగజీవాలకూ ముప్పే..** మానవులకే కాదు, పక్షులు, ఇతర మూగజీవలకూ ఈ మాంజా వల్ల తీవ్రంగా నష్టపోతున్నాయి. పిచ్చుకలు, కాకులు, గద్దలు, రెక్కలకు దారాలు చిక్కి ఎగరలేక మ ృతి చెందుతున్న ఘటనలు నమోదవుతున్నాయి. వీధి కుక్కలు, పశువుల కాళ్ళకు దారాలు చుట్టుకుని గాయాలవుతున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల భద్రత ద ృష్ట్యా మాంజా అమ్మినా, వినియోగించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సైబరాబాద్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.

సైబరాబాద్ లో ఈ సంవత్సరం చైనీస్ మాంజా విక్రయదారుల పై 53 కేసులు నమోదయ్యాయి. **సైబరాబాద్ా పోలీసుల సూచనలు..**చైనీస్ మాంజా, నైలాన్, గాజు లేదా మెటల్ కోటింగ్ ఉన్న చైనీస్ మాంజాను అమ్మ వద్దు, కొనవద్దు. కాటన్ దారాలనే ఉపయోగించాలి.

## కె.యం. ప్రతాప్‌ను కలిసిన అయోధ్య నగర్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం సందరరేగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ను శుక్రవారం అయోధ్య నగర్ కాంగ్రెస్ కమిటీ వారు కలిసి, ఘనంగా శాలువాతో సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా ప్రతాప్ మాట్లాడుతూ అయోధ్య నగర్ కాంగ్రెస్ కమిటీ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు క ృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అయోధ్యనగర్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బిజిలి శంకర్, ఉపాధ్యక్షులు మాద రమేష్, అచ్చి బాబు, శరభయ్య, శివ గౌడ్, భాస్కర్ ముదిరాజ్, అరుణ్, సురేష్, లక్షన్, సాలయ్య ముదిరాజ్, కరీం భాయ్, రామ్ క ృపాల్ యాదవ్, పురుషోత్తం, మల్లికార్జునరావు, ప్రభు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో శబరిమల యాత్రకు
## ఆర్.కే. రాజు గురుస్వామి శిష్య బృందం



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: బాలనగర్ హెచ్ ఏ ఎల్ లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధల నడుమ శబరిమల అయ్యప్ప స్వామి యాత్ర ఘనంగా ప్రారంభమైంది. 46 రోజుల కఠిన దీక్షను నియమ నిష'లతో పూర్తి చేసిన ఆర్.కే. రాజు గురుస్వామి శిష్య బ ృందం పవిత్రమైన ఇరుముడి కట్టుకుని శబరిమల మహా యాత్రకు బయలుదేరింది. ఈ సందరరేగా అయ్యప్ప స్వామి మాలధారణ కార్యక్రమం భక్తులతో కిటకిటలాడింది. మురళిధరన్ గురుస్వామి, రమణ గురుస్వామి, బాబు గురుస్వామి సహా పలువురు గురుస్వాములు యాత్రలో పాల్గొని స్వాములకు ఆశీర్వచనాలు అందించారు. మొత్తం 200 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా, 21 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడి ధరించి శబరిమల యాత్రకు సిద్ధమయ్యారు. "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో దేవాలయ ప్రాంగణం మార్మోగగా, భక్తులంతా శాంతి, ఐక్యత, ఆధ్యాత్మిక వాతావరణంలో యాత్రకు సాగనంపారు. ఈ కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్తేజాన్ని నింపిందని స్థానికులు తెలిపారు.

## దేశ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 2 : నూతన సంవత్సరంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ నేత ృత్వంలో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి అన్నారు. నూతన సంవత్సరం సందరరేగా ఉత్తరాది మఠంలోని ఆంజనేయ స్వామి కి సౌరభ్, రోషిణి తో కలిసి కనకాభిషేకం చేశారు. ఈ సందరరేగా బ్రహ్మశ్రీ జయ తీర్థాచార్యులు పుష్య మాసంలో చతుర్దశి తిథి రోజు అంజనేయ స్వామికి కనకాభిషేకం చేయడం ఉత్తమమని ఆచార్యులు తెలిపారు.

# బ్రహ్మకుమారీల సేవలు ప్రశంసనీయం

ఎమ్మెల్యే వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : విశ్వశాంతి కోసం, ధర్మం కోసం నిరంతరం క ృషి చేస్తున్న బ్రహ్మకుమారీల సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే వివేకానంద్ కొనియాడారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ 2026 ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం షాపూర్ నగర్ శాఖ సభ్యులు జ్యోతి సిస్టర్, మంజు, మాధవి, నరేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

www.suryaa.com

శనివారం

3 జనవరి 2026

# బీసీల చైతన్యం కోసం మాస్ శిక్షణ శిబిరం

● ఈనెల 7, 8వ తేదీన శిక్షణ శిబిరం ● తెలంగాణ అతిపెద్ద పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో శిబిరం ● కార్యక్రమంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేస్తారు

● కార్యక్రమంలో పాల్గొని బీసీ ఉద్యమ పాఠాలు నేర్చుకోవాలని విజ్ఞప్తి ● మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు



హైదరాబాద్, మేజర్ న్యూస్: బీసీ ఉద్యమంలో బీసీలను మరింత చైతన్యపరిచేందుకు యాదగిరిగుట్టలో రెండు రోజులపాటు శిబిరం నిర్వహించనున్నట్లు మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు ఓ ప్రకటనలో తెలిపారు. మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణ శిబిరంలో బిసిల చైతన్య బోధన శిబిరం. తేదీ:07-01-2026 నుంచి 09-01-2026, రెండు రోజుల పాటు యాదగిరిగుట్ట, పద్మశాలి సత్రంలో జరుగుతాయన్నారు. యాదగిరిగుట్టకు మాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు తేదీ 07-01-2026 రాత్రి 8-00 గంటల వరకు రావాలని కోరారు. తమ తమ రూంలలో భోజనం అనంతరం విశ్రమించాలి, ఉదయం నుంచి సాయంత్రం వరకు బోధన శిబిరంలో పాల్గోనాల్సి ఉంటుందన్నారు. తేదీ 08-01-2026 రాత్రి మన ద్వార ఆహ్వానం అందిన మాస్ (ఆకర్షితులు,) సభ్యులు హజరవుతారు. వారందరికీ రూం వసతి ఏర్పాట్లు కల్పిస్తారు. భోజనం తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు ఒక గంటపాటు ఉంటాయి. 9-00 గంటల నుంచి 10-00 గంటల వరకు భజన, దేశభక్తి గీతాలు ఆలపిస్తారు. తరువత ఎవరికి కెటాయించిన రూంలలో వారు విశ్రమించాలని సూచించారు. తేదీ 09-01-2026 ఉదయం నుంచి సాయంత్రం వరకు బోధన శిబిరంలో పాల్గోనవలసి ఉంటుంది. జన గణమన బహుజనుల ధన్యవాదములతో బోధన శిబిరం కార్యక్రమం ముగుస్తుంది. బోధన శిక్షణ శిబిరంలో పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్స్ అందజేయబడును. ముఖ్యంగా బోధన శిబిరం వలన వ్యక్తిత్వ వికాసం, బిసిల అణిచివేతకు పరిష్కారం, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ బిసిలకు ఉపయేగపడేటివి అని తెలిపారు. వాటి గురించి వివరంగా తెలుసుకోవడం, బిసిలను చైతన్య పరిచే భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక తెలుసు కోవడం, మన ద్వార బిసి కులాల ప్రజలకు ఎన్నికల్లో పోటీ చేసే బిసి రాజ్యకాంక్ష గురించి చైతన్యం పరచడం. ఎన్నికల్లో మన ఓటు మన బిసి అభ్యర్థులకు వేసే విధంగా ప్రచారం జరుపడానికి శిబిరం ఉపయేగ పడుతుందన్నారు. ఈ సమావేశానికి బీసీ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కటకం నర్సింగరావు కోరారు.

## పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మహానగరానికి తాగునీరు సరఫరా చేసే సింగూరు ప్రాజెక్టులో పెద్దపూర్ నుంచి సింగపూర్ వరకు ఉన్న 1600 ఎంఎం డయా ఫేజ్ - 3 మెయిన్ పైప్‌లైన్‌లో భారీ లీకేజీలను అరికట్టడానికి అత్యవసర మరమ్మత్తు పనులు చేపట్టనున్నారు. దీనితో పాటు, టిఎస్ ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో 132కేవీ కంది సబ్‌స్టేషన్ వద్ద పెద్దపూర్ ఫీడర్‌కు సంబంధించి ఏంఆర్ టి టెస్టింగ్, హాట్ లైన్ రిమార్క్స్ లతో పాటు సాధారణ నిర్వహణ పనులు నిర్వహించనున్నారు. ఈ పనులు తేది: 03.01.2026, శనివారం ఉదయం 10 గంటల నుంచి తేదీ 04.01.2026 తెల్లవారుజామున 4 గంటలకు చేపడతారు. కావున ఈ 18 గంటలు కింద పేర్కొన్న ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. **అంతరాయం ఏర్పడే ప్రాంతాలు:** 1. ఓ అండ్ ఎం డివిజన్ 15 : మలేషియన్ టౌన్‌షిప్, మాదాపూర్, కొండాపూర్, డోయెన్స్ సెక్షన్, మాదాపూర్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (%×ూదీ%).లి2. ఓ అండ్ ఎం డివిజన్ 9 : భరత్ నగర్, మూసాపేట సెక్షన్, గాయత్రీ నగర్ సెక్షన్, బాలానగర్ సెక్షన్, కేపిహెచ్ బి కొంత భాగం, బాలాజీ నగర్ సెక్షన్ కొంత భాగం.లి3. ఓ అండ్ ఎం డివిజన్ 6 : ఫతేనగర్.లి4. ఓ అండ్ ఎం డివిజన్ 17 : గోపాల్ నగర్, హఫీజ్‌పేట్ సెక్షన్, మయూరి నగర్ మరియు మియాపూర్ సెక్షన్.లి5. ఓ అండ్ ఎం డివిజన్ 22:%అ% ప్రగతినగర్ సెక్షన్, మరియు మైటాస్.లి6. ట్రాన్స్‌మిషన్ డివిజన్ 2:లి బిఎస్ఈఎల్, ఎం ఐ జి -%× ఴ ××%, రైల్ విహార్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, చందానగర్. కావున అంతరాయం ఏర్పడనున్న ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోగలరని కోరడమైనది.



చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కరుణాకర్ రెడ్డి, మద్ది చైతన్య రెడ్డి సాహిత్ అనిల్‌లు తెలంగాణ మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరేళ్ల శారద ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.... **కర్మన్‌ఘాట్,మేజర్ న్యూస్.....**

# ఆ స్థలంలో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టండి


## సీఎం రేవంత్ రెడ్డికి పులిపాటి రాజేశ్ కుమార్ వినతి

చార్మినార్, మేజర్ న్యూస్: బహదూర్‌పురా తహశీల్దార్ కార్యాలయం వెనుక అందుబాటులో ఉన్న స్థలంలో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను వాటిలోకి మార్చాలని సీఎం రేవంత్ రెడ్డిని బహదూర్ పురా కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ పులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. అద్దె భవనాల్లో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ప్రభుత్వ భవనాలకు మారుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్వాగతనీయమని పేర్కొన్నారు. బహదూర్‌పురా నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉన్నా ఈ కార్యాలయాల సరిపడా ప్రభుత్వ భవనాలు లేకపోవడంతో పౌరసరఫరాల శాఖ, అగ్నిమపాక కార్యాలయం, సెట్విన్, రిజిస్ట్రేషన్ కార్యాలయం తదితర ప్రభుత్వ కార్యాలయాలు వివిధ నియోజకవర్గాల్లోని ఇతర ప్రాంతాలకు తరలిపోయాయని. ఇది బహదూర్‌పురా అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు చాలా ఇబ్బందిగా మారిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. బహదూర్‌పురా నియోజకవర్గంలోని బహదూర్‌పురా పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయానికి ఆనుకుని ఉన్న సుమారు 3 ఎకరాల ప్రభుత్వ భూమి గతంలో తెలంగాణ పోలీస్ శాఖకు క్వార్టర్ల కోసం కేటాయించారని ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి ఆయన తీసుకెళ్లారు. కొన్నేళ్లుగా ఈ క్వార్టర్‌లు నిరుపయోగంగా పాతబడి పోతున్నాయని, అక్కడ ఏ పోలీసు కుటుంబమూ నివసించడం లేదని, అందుకే ఈ 3 ఎకరాల భూమిని



ఉపయోగించుకుని ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌ని నిర్మించాలని, బదుపురాపురకు సంబంధించిన అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఈ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌లో మార్చాలని సీఎంను పులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సీఎం ప్రభుత్వం దీనిపై త్వరలో తగిన నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

## కొలన్ హనుమంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం సందరరేగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం జెట్టి కుసుమ కుమార్ ఏఐసీసీ సెక్రటరీ, ఒడిశా ఇంచార్జి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కొలన్ హనుమంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కుసుమ కుమార్ కొలన్ హనుమంత్ రెడ్డిని ఘనంగా శాలువాతో సత్కరించి, పుష్పగుఛరే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# అఖిలపక్ష నేతలతో బీసీ జేఏసీ నేతల భేటీ

● బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించండి ● బీసీ రిజర్వేషన్ల పెంపు పై అసెంబ్లీలో చర్చించండి

● అసెంబ్లీలో అఖిలపక్ష నేతలకు బీసీ జేఏసీ వినతి




హైదరాబాద్, మేజర్ న్యూస్: బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర అసెంబ్లీలో ప్రత్యేక చర్చ పెట్టి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక ఎన్నికలైన ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహించాలని బీసీ జేఏసీ ఈరోజు అఖిలపక్ష నేతలతో రాష్ట్ర అసెంబ్లీలో భేటీ అయ్యారు. బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ టిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్, బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కోణంనేని సాంబశివరావు, నిర్ణయం డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కౌసర్ మోయునుద్దీన్ లతో భేటీ అయ్యారు. బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని, బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర అసెంబ్లీలో ప్రత్యేక చర్చ పెట్టి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై చేసిన చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించాలని ప్రధాన డిమాండ్ తో సీఎం నేతృత్వంలో అఖిలపక్షాన్ని ప్రధాని నరేంద్ర మోడీ గారితో కలవాలని ఎందుకు అసెంబ్లీ వేదికగా అఖిలపక్షం ఢిల్లీకి వెళ్లే తేదీని అసెంబ్లీలో నిర్వహించాలని వారు అఖిలపక్ష నేతలకు విన్నవిస్తూ బీసీ జేఏసీ నేతలు ఈ సందర్భంగా వినతిపత్రం అందజేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో అఖిలపక్ష పార్టీల నేతలు సానుకూలంగా స్పందించారని అసెంబ్లీలో చర్చించే విధంగా చర్యలు తీసుకొనడమే కాకుండా బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేలా కృషి చేస్తామని బీసీ జేఏసీ చేస్తున్న ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అఖిలపక్ష నేతలు సానుకూలంగా స్పందించారు. ఈ భేటీలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ జేఏసీ నాయకులు శేఖర్ సగర, యువజన సంఘాల జేఏసీ చైర్మన్ కనకాల శ్యామ్ కురుమ, జేఏసీ అధికార ప్రతినిధి విక్రమ్ గౌడ్, మహిళా సంఘం ఆశా అధ్యక్షులు మని మంజరి,వీరస్వామి గూడూరు భాస్కర్ , తారకేశ్వరి, నరసింహ,జాజుల లింగం గౌడ్ వెంకటేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బాలుడు మిస్సింగ్





హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇంటి నుండి బయటకు వెళ్లిన బాలుడు అదృశ్యమైన ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం మనసురాబాద్ డివిజన్ సరస్వతి నగర్ కాలనీ కి చెందిన గయాన్ రెడ్డి కొడుకు గుండ్రెడ్డి ఆకాష్ రెడ్డి వయసు 14 సంవత్సరా గత నెల 23 వ తారీఖున నుండి బయటకు వెళ్ళాడు. ఇప్పటివరకు తిరిగి రాకపోవడంతో తండ్రి ఎల్బినగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. సదరు బాడికి మతిస్థిమితం సరిగా ఉండదని ఆయన పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు 9182945244, 871262 62 316, 87126 62304 నంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసు కోరారు.

# న్యాయవ్యవస్థ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి :ఎంపీ, ఎమ్మెల్యే





ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 02) న్యాయవ్యవస్థ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు సూచించారు. మండల పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన న్యాయవాది, ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అందే కార్ యాదిలాల్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ , డైరీని శుక్రవారం హైదరాబాదులోని ఎంపీ, ఎమ్మెల్యేల నివాసాలలో ఆవిష్కరించారు. అనంతరం ఎంపీ ,ఎమ్మెల్యే లు మాట్లాడుతూ న్యాయవ్యవస్థ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు,సామాజిక సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని చెప్పినట్లు ఆయన వివరించారు.కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, కల్వకుర్తి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లక్ష్మణ శర్మ, హైకోర్టు న్యాయవాది లింగం గౌడ్ , టీపీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్,డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డికి ఏఎంసి మాజీ చైర్మన్, కాంగ్రెస్ నేతల సత్కారం



మాడ్గుల, మేజర్న్యూస్ (జనవరి 02): మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలు గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కలకొండ మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ కిసాన్సెల్ అధ్యక్షులు గొర్రె రవీందర్రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్రెడ్డి, మండల కాంగ్రెస్ కిసాన్సెల్ ఉపాధ్యక్షులు కనగంటి కొండల్రెడ్డి, కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్.ఎన్. రెడ్డి, పులికృష్ణ, జెల్ల రమేష్గౌడ్ తదితరులతో కలిసి హైద్రాబాద్లోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకొని ఆయనను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నట్లు ఏఎంసి మాజీ చైర్మన్ బికెఆర్ వివరించారు.



# ప్రభుత్వ బడుల బలోపేతంలో సంఘాలదే ప్రధాన భూమిక

- యుటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ ఎంఈఓ మనోహర్
- సామాజిక బాధ్యతతో పనిచేసే సంఘం టిఎస్యూటిఎఫ్
- జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య



ఫరూఖ్నగర్, మేజర్న్యూస్ ( జనవరి 02 ) : ప్రభుత్వ బడుల బలోపేతంలో ఉపాధ్యాయ సంఘాలదే ప్రధాన భూమిక అని ఫరూఖ్నగర్ మండల ఎంఈఓ మనోహర్ అన్నారు. శుక్రవారం మండల రిసోర్స్ సెంటర్ ప్రాంగణంలో యూటిఎఫ్ మండల శాఖ అధ్యక్షురాలు లక్ష్మీదేవమ్మ, కార్యదర్శి బిజిలి సత్యంల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిఎస్యూటిఎఫ్ నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ డైరీని ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల హజరు శాతాన్ని పెంచేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. అనంతరం యూటిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో పనే చేసే ఏకైక సంఘం యూటిఎఫ్ అని అన్నారు. పెండింగ్లో ఉన్న డీఏలను వెంటనే ఇవ్వాలని పెరుగుతున్న అవజౌతం ధసరాలకు అనుగుణంగా పీఆర్సీని పెంచాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అదేవిధంగా పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు రావాల్సిన బెనిఫిట్స్ రాక మనోవ్యథకు గురవుతున్నారని, కొందరూ ప్రాణాలు కోల్పోయారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేంధర్, అరుణ, బాలయ్య, కృష్ణ, భరత్కుమార్, నర్సింలు, కృష్ణయ్య, సతీష్, శ్రీనివాస్, శివరాములు, సమత, పరమేశ్వరి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలో ప్రభుత్వ డిగ్రీ విద్యార్థుల ప్రతిభ



చేవెళ్ల, మేజర్న్యూస్(జనవరి 2) : మహిళల విద్య, సామాజిక న్యాయం కోసం సావిత్రిబాయిపూలే చేసిన సేవలు మరువలేనివని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కాంచన లత కొనియాడారు. తెలంగాణ డిగ్రీ కళాశాల లెక్చరర్స్ ఆధ్వర్యంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో డిసెంబర్ 28న హైదరాబాద్లోని సీఎస్బీ ఐఏఎస్ అకాడమిలో మాతా సావిత్రిబాయిపూలే జీవిత చరిత్ర–నేటి సమాజానికి అన్వయింపు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈపోటీలో బహుమతులు సాధించిన వారికి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం ప్రథమ బహుమతి రూ.50వేలు, ద్వితీయ బహుమతి రూ.25వేలు, తృతీయ బహుమతి రూ.15వేలతో పాటు 5మంది విద్యార్థులకు రూ.5వేల చొప్పున ప్రధానం చేయనున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళల చదువుకునేందుకు సావిత్రిబాయిపూలే చేసిన సేవలు గొప్పవని, ఆమె స్ఫూర్తితో ఎంత మంది మహిళలు ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. ఈ బహుమతి తమ కళాశాల విద్యార్థికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. చేవెళ్ల డిగ్రీ కళాశాల ప్రతిష్ఠ రాష్ట్రస్థాయిలో మరింత పెరిగిందని అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎన్ఎస్ఎస్ శీతాకాలం శిబిరం ఏర్పాటు






హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్–ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం పసుమాముల కళానగర్ లో శీతాకాలం శిబిరం ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా.పి.సురేష్ బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 వాలంటీర్లు కళానగర్ లో, యూనిట్ 2 వాలంటీర్లు పసుమాముల గ్రామంలో జనవరి 8 వరకు, ఏడు రోజులపాటు గ్రామంలో ఉంటూ గ్రామస్తుల సహకారంతో వివిధ రకాల సేవా కార్యక్రమా చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ప్రజా ప్రతినిధి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ వాలంటీర్లు మా గ్రామానికి సేవ భావంతో రావడం సంతోషమని మా గ్రామం తరపున అన్ని విధాగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబురావు, కళాశాల అకాడమీ కోఆర్డినేటర్ బి. నరసింహ, అధ్యాపకు రమాదేవి, సుబ్రహ్మణ్యం, శ్రీపతి నాయుడు, నాగరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యాదగిరి రెడ్డి, శారదా దేవి, మరియు స్థానికు బిక్షపతి, బాలరాజు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్



చేవెళ్ల, మేజర్న్యూస్(జనవరి 2) : దళిత వ్యక్తిని జాతిపేరుపై దూషించిన వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బాధితుడు రాజు, ఆలూర్ అంబేద్కర్ సంఘం సభ్యులు శుక్రవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి డిటెక్టివ్ సీఐ చట్టు ఉపేందర్, ఎస్సై సంతోష్రెడ్డిలకు పత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ.... జాతి పేరుతో కిష్టాపురం రాజును దూషించి చంపుతామని బెదిరించినవారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జాతి పేరుతో బెదిరింపులకు పాల్పడడం మంచి పద్దతి కాదని, వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞాప్తి చేశారు. భూవ్యాపారంకు సంబంధించిన డబ్బులు అడిగితే జాతి పేరుతో దూషించి మనోభవలు దెబ్బతీశారని ఆవేధన వ్యక్తం చేశారు. రాజును బెదిరించిన వారిలో బీజేపీ, ఆర్ఎస్ఎస్కు చెందిన వారు ఉన్నారని, రాజుకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. రాజుకు న్యాయం జరగకుంటే పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రాజుకు

# కలిసికట్టుగా పనిచేసి మక్తమాధారాన్ని అభివృద్ధి చేసుకుందాం

★పాలకవర్గసమావేశంలో గ్రామాభివృద్ధిపై సర్పంచ్ నర్సింహ్మాగౌడ్

కడ్తాల్, మేజర్న్యూస్ (జనవరి 02): ప్రజల భాగస్వామ్యంతో పంచాయతి పాలకవర్గసభ్యులందరం కలిసికట్టుగా పనిచేసి మక్తమాధారం గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకుందామని ఆ గ్రామ సర్పంచ్ నర్సింహ్మాగౌడ్ అన్నారు. గ్రామంలోని అన్ని వార్డులలో ప్రజలకు మౌళిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి ప్రత్యేకచొరవ చూపుదామని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం పంచాయతి పాలకవర్గసమావేశం సర్పంచ్ నర్సింహ్మాగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో మొట్టమొదటగా మహిళా సంఘం భవన నిర్మాణం, యువతకు క్రీడా మైదానం, అన్ని వార్డుల్లో వీధిలైట్లు, గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత, అవసరమైన చోట్ల అండర్ డ్రైనేజ్, సిసి రోడ్ల నిర్మాణాలకు ప్రాధాన్యతనివ్వనున్నట్లు చెప్పారు.అదేవిధంగా జియో సెల్ టవర్ తదితర సమస్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్గౌడ్, వార్డుసభ్యులు నింగ్యారి యాదగిరి, శ్రీకాంత్ గౌడ్, ఎర్రమల యాదయ్య, మరల యాదయ్య, అక్కరి మహేశ్వరి, బండి సరిత, ఆక్యారీ మైసమ్మ, గ్రామ కార్యదర్శి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.